***RELEASED FROM***
***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

| | |
|---|---|
| **ఈరోజు (23 ఏప్రిల్) వామపక్ష పార్టీలు రాష్ట్ర ముఖ్యమంత్రికి కరోనా పరిస్థితులపై రాసిన లేఖను ప్రచురణార్థం విడుదల చేస్తున్నాం. - జె.ప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి** | 23.4.2021 |

గౌరవనీయులైన
శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిగారికి,
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

అయ్యా,

**<u>విషయం:</u>** కరోనా వ్యాధి విస్తృతిని అరికట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు యుద్ధప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని కోరుతూ....

మన రాష్ట్రంలోనూ మరోసారి కరోనా వ్యాధి విజృంభిస్తోంది. అతికొద్ది సమయంలోనే రోజువారీ కేసులు పదుల సంఖ్య నుండి వేల సంఖ్యకు చేరింది. మరణాల సంఖ్య కూడా ఆందోళనాకరంగా పెరుగుతోంది. గతం కన్నా వ్యాధి తీవ్రత పెరిగింది. ఒకవైపు కుటుంబ పోషణకు పని చేసుకోవాలి. అనివార్యంగా బయటకు రావల్సిన పరిస్థితి. ఉపాధి పోయి, ఆదాయాలు తగ్గి నానా యాతన పడుతున్న ప్రజానీకం మరోసారి తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.

ప్రభుత్వం రోజువారీ పరిపాలనలో భాగంగా అనేక పనుల్లో దీన్ని ఒక పనిగా మాత్రమే చూస్తున్నట్లు కనిపిస్తోంది. నేడు రాష్ట్రంలో పెరుగుతున్న కరోనా తీవ్రత దృష్ట్యా దీన్ని ఒక అసాధారణ పరిణామంగా భావించి ప్రజలను ఆదుకోడానికి యుద్ధప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించి తక్షణ ఉపశమన చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.

కరోనాను ఎదుర్కోవడంలో ప్రజలందరినీ భాగస్వాములు చేయటానికి రాష్ట్ర స్థాయి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కోరుతున్నాము.హా కేంద్రం మన రాష్ట్రం పట్ల చూపిస్తున్న వివక్షను ఎదుర్కోవాలి. వ్యాక్సిన్ సరఫరా లో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు, దాన్ని ఉచితంగా రాష్ట్రానికి సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.

రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

1. కరోనా పరీక్షలను విస్తృతంగా చేపట్టాలి. జబ్బు లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్షలు చేయాలి. కానిహా టెస్టులు చేసిన తర్వాత ఎన్ని రోజులకు ఫలితాలు వస్తాయో తెలియక రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉంది. టెస్టింగ్ కేంద్రాల సంఖ్యను పెంచాలి. రాపిడ్ టెస్టింగ్ కేంద్రాలను పునరుద్ధరించాలి. ఆర్టీ పీసీఆర్ టెస్ట్ చేసిన వెంటనే 24 గంటల్లోగా ఫలితాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. టెస్టింగు, ట్రేసింగు, ట్రీట్ మెంట్ అనే మూడు అంచెల శాస్త్రీయ పద్ధతిని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

2. ప్రభుత్వ ఆసుపత్రులలో బెడ్ల కొరత తీవ్రంగా ఉంది. గంటల తరబడి ఆస్పత్రి ఆవరణాల్లోనే ఎదురుచూడాల్సి వస్తోంది. ఈ స్థితిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను అత్యవసరంగా కరోనా వైద్యశాలలుగా మార్చి ప్రజల అవసరం మేరకు బెడ్లు సమకూర్చాల్సిన అవసరం ఉంది. ఐసోలేషన్/క్వారంటైన్ సెంటర్లను ప్రారంభించాలి.

3. అసుపత్రులలో తగినంత మెడికల్, పారామెడికల్ సిబ్బంది లేరు. వెంటనే సిబ్బంది సంఖ్యను పెంచాలి. తాత్కాలికంగానైనా డాక్టర్లను తక్షణం రిక్రూట్ చేసుకోవాలి.

4. ఆక్సిజన్ కొరత వెంటాడుతోంది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ తయారు చేయడానికి ముందుకొచ్చింది. వారి సేవలను ఉపయోగించుకొని వెంటనే రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులకు తగినంత నిల్వలుండే విధంగా ఆక్సిజన్ సరఫరా చేయాలి.

ఆక్సిజన్ అందుబాటులో ఉండే బెడ్ల సంఖ్యను పెంచాలి

5. మందుల ధరలు కూడా పెరిగాయి. అవి కూడా దొరకడం లేదు. ముఖ్యంగా రెమిడివిసర్ లాంటి ఇంజక్షన్లు బ్లాక్ మార్కెట్ లోకి పోతున్నాయి. ఒకటి ఒకటిన్నర రెట్లు అదనంగా చెల్లించి కొనాల్సి వస్తోంది. సాధారణ ప్రజలకు ఇది సాధ్యమయ్యే విషయం కాదు. కాబట్టి తక్షణం అవసరమైన అన్ని రకాల మందులను ప్రభుత్వమే బాధితులకు ఉచితంగా అందించాలి. అక్షిజన్ .,మందులు కృత్రిమ కొరతను సృష్టించి ఎక్కువ ధరలకు అమ్ముతున్న వారిపైప్రభుత్వం కఠినహా చర్యలు తీసుకోవాలి. కార్పోరేట్ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ కేసులను తీసుకోవడం లేదు. అలాంటి ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి.

6. వాక్సినేషన్ దశలవారీ చేపపట్టిన విధానం వల్ల ఆలస్యం అవుతోంది. ప్రజలందరికీ ఉచితంగా తక్షణం సార్వజనీన వాక్సినేషన్ వేయడానికి విస్తృత చర్యలు చేపట్టాలి. వృద్ధులకు ప్రత్యేక ఏర్పాటు చేయాలి. అందుకు అవసరమైన వాక్సీన్ నిల్వలను కేంద్రం నుండి తెప్పించి పెట్టుకోవాలి. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వల్ల ఇప్పటికే వాక్సినేషన్ కార్యక్రమం చాలా మందకొడిగా సాగుతోంది. దీన్ని అరికట్టాలి. కేంద్రం నుండి వ్యాక్సినేషన్ ఉచితంగా రాబట్టాలి.

7. కరోనాను అరికట్టడానికి ప్రజల నివాస ప్రాంతాలన్నింటిలోనూ శానిటైజేషన్ చర్యలు చేపట్టాలి. ఆసుపత్రి ప్రాణాలను పరిశుభ్రంగా ఉంచాలి. ఇంతవరకు ఏ పట్టణంలోనూ కనీసం బ్లీచింగు కూడా చల్లడం లేదు.

8. వలంటీర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఆయా ప్రాంతాల్లో నిరంతరం ప్రజల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి.

9. తక్షణం ప్రజల్ని ఆదుకోడానికి రానున్న మూడు మాసాలకు నిత్యజీవితావసర సరుకులు ఉచితంగా సరఫరా చేయాలి. మార్కెట్ ప్రదేశాల్లో ఒత్తిడి తగ్గించటానికి యిళ్లకే రేషన్ పంపే ఏర్పాటు చేయాలి. ప్రతి కుటుంబానికి నెలకు రు. 7500లు సహాయం చేయాలి. ఉపాధి కూలీలకు పనితో నిమిత్తం లేకుండా పరిహారం చెల్లించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉ ద్యోగులకు షిఫ్టుల వారీ ఇంటి నుండి పని చేయడానికి అనుమతించాలి.

10. విద్యాలయాలన్నింటికీ సెలవులు ప్రకటించాలి. పది, ఇంటర్ తో సహా అన్ని రకాల పరీక్షలను వెంటనే వాయిదా వేయాలి. పరిస్థితి అదుపులోకి వచ్చాక పరీక్షల నిర్వహణపై ఒక నిర్ణయానికి రావాలి. ఈ చర్యల వల్ల ప్రజల మధ్య ఒత్తిడి తగ్గి కరోనాను త్వరగా అదుపు చేయడానికి తోడ్పడుతుంది.

11. ఈతక్షణ చర్యల కోసం అవసరమైన నిధులను అత్యవసర ప్రాతిపదికపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని కోర్తున్నాం. కేంద్రం నుండి అదనపు సహాయం కోసం అర్థించాలి.

అయ్యా,

ప్రస్తుత అసాధారణ ఆరోగ్య అత్యవసర పరిస్థితి రీత్యా రాష్ట్ర ప్రభుత్వం కరోనాను ఎదుర్కోడానికి అత్యంత ప్రాధాన్యతనిచ్చి తక్షణ ఉపశమన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ యంత్రాంగాన్ని యుద్ధ ప్రాతిపదికపై కదిలించాలని, రాష్ట్ర కేంద్రంలో వార్ రూమును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

| | | |
|---|---|---|
| Ramakrishna | | సం/- |
| **(కె.రామకృష్ణ)** | **(పెనుమల్లి మధు)** | **(వై.సాంబశివరావు)** |
| సిపిఐ | సిపిఐ(యం) | సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| J. Kishore Babu | | సం/- |
| **(జాస్తి కిషోర్‌బాబు)** | **(కాటం నాగభూషణం)** | **(బి.బంగార్‌రావ్)** |
| సిపిఐ(యంఎల్) | యంసిపిఐ(యు) | సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| సం/- | | | |
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)** | **(బి.ఎస్. అమర్‌నాథ్)** | **(పి.వి.సుందరరామరాజు)** | **(జానకి రాములు)** |